మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 19: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శిం చారు. దవా ఖానలోని రికార్డులు, ప్రసూతి వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. అనంతరం మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. వైద్యులు అందుబాటులో ఉండి గర్భిణులకు మెరగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు అందిస్తే ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

బచ్చన్నపేట ఫిబ్రవరి 19: మండలంలోని కొడవటూర్ సిద్ధేశ్వరాలయంలో ఈ నెల 24 తేదీ నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ బుధవారం విలేకరు లకు తెలిపారు. ఈ నెల 24 నుంచి 27 వ తేదీ. వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహి స్తున్నామని వివరించారు. 26న శివపార్వతుల కల్యాణం, 27న ఉదయం అగ్ని గుండాల ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు. గెలుపు ఆశీర్వాదంతో ఈ పూజలు ముగుస్తాయని తెలిపారు. శివకల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఓం నమశివాయ, సదా శివుడు. మహాశివుడు. ఆయల సిబ్బంది నూకల లక్ష్మికాంత్రెడ్డి, గంగం భానుప్రకా ష్రెడ్డి. బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

తరిగొప్పుల, ఫిబ్రవరి 19: గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీపీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు భూక్యా రాజేందర్ కోరారు. ఈ మేరకు ఎంపీవో మాలతికి బుధవారం పలువురు పంచాయితీ కార్య దర్శులతో కలిసి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బిల్లులు సకాలంలో విడుదల చేయకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా లింగం, అనగంటి మహేందర్, పంచాయితి కార్యదర్శులు భాగ్యలక్ష్మి, కంకటి రవీందర్, మమత, మాదవి, రాజు, శ్రీకాంత్, హరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

పాలకుర్తి, ఫిబ్రవరి 19: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీఎస్పీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్‌చార్జి ఈదునూరి ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీనారాయ ణపురంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యమన్నారు. సమావేశంలో బండిపెల్లి యాద గిరి, తూటి భాస్కర్, చీటూరి ప్రభాకర్, రమేశ్, రాజు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

తరిగొప్పుల, ఫిబ్రవరి 19:మండలంలోని రామరాజుపల్లికి చెందిన అల్లిబిల్లి అయిల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బెల్లం రాజు నాయకులతో కలిసి మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. 75 కిలోల బియ్యం అందించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్య క్రమంలో ఏనుగుల సమ్మయ్య, ఎర్రబెల్లి కిష్టయ్య, ఎర్రబెల్లి రవి, ప్రభాకర్; గట్టయ్య, బెల్లం కుమారస్వామి, ఇరుమల్ల సంపత్, గంగయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, MUNDADA TARA (New Name) previously called TARAKUMARI MUNDADA (Old Name), W/o SRINIVAS MUNDADA R/o H.No: 8-4-90, Sri Krishna Colony, Station Road, Warangal district,-506002, TG Solemnly declare.
NTW-17491

CHANGE OF NAME
★I, GADE PADMA (Old Name) H.No. 35-6-312, Vivek Nagar Colony, Gopalpur, Hanumakonda City & Dist-506009, T.G., Have changed my name from GADE PADMA to GODE PADMA (New Name) W/o RACHARLA GANAPATHI for all Purposes.
NTW-6556

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
★I, GARNEPALLI ALANA REDDY (Old Name) H-NO.2-5-259/502, PJMR Iconia Apartment, Near Kakatiya Mahila College, Nakkalagutta, Hanumakonda city & Dist-506001, T.G, have Changed my name from GARNEPALLI ALANA REDDY TO GARNEPALLI ALANA (New Name) W/o GARNEPALLI NARDEEP REDDY. for all purposes
NTW-6557

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వ్యవసాయానికి ఎడతెగని కరెంట్ కోతలు

- రోజుకు 18 గంటలు సరఫరా చేస్తున్నామంటున్న సర్కారు
- ఆచరణలో 12 గంటలే సరఫరా
- సబ్ స్టేషన్లలో మరమ్మతుల పేర తరుచూ విద్యుత్ కట్
- సాగునీరందక ఎండుతున్న వరితో రైతుల ఆందోళన

విద్యుత్ కోతలతో సాగునీరందక వల్మిడిలో ఎండిన వరి పొలం

పాలకుర్తి, ఫిబ్రవరి 19: ఎండలు ముదు రుతున్నాయి.. కరెంట్ కోతలు పెరుగుతు న్నాయి. వ్యవసాయానికి రోజుకు 18 గంటలు వి ద్యుత్ ఇస్తున్నామని సర్కారు చెబుతున్నా ఆచరణలో 12 గంటలకు మించి రావడం లేదు. ఫలితంగా బావు ల్లో నీరున్నా వరి, ఇతర పంటలకు పంపుసెట్ల ద్వారా అందించలేని దుస్థితి పాలకుర్తి ప్రాంతంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే... పాలకుర్తి పట్టణంలోనే రోజుకు సుమారు పది లేదా పదిహేను సార్లు కరెంట్ పోతు న్నది. దీంతో గృహ వినియోగదారులు, ఆన్‌లైన్ సెం టర్ నిర్వాహకులు, దుకాణదారులు ఇబ్బందులు ప డుతున్నారు. నాలుగు రోజులుగా వ్యవసాయానికి సైతం నాలుగైదు గంటలు కరెంట్ కట్ అవుతున్నది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు గంట లు వ్యవసాయానికి కరెంట్ సరఫరా జరగడం లేదు. మధ్య రాత్రి 12 గంటలకు కరెంట్ వచ్చి 5 గంటల వరకు సరఫరా చేయాల్సి ఉండగా అర్ధరాత్రి 2 గంటలకు వచ్చి ఉదయం 5 గంట లకే పోతున్నదని పలువురు రైతులు వాపోతు న్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో తరుచూ మర మ్మతుల పేరుతో రోజూ సుమారు రెండు నుం చి మూడు గంటల వరకు విద్యుత్ కోతలు పె డుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో 24 గంట లు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కావడంతో పంటల సాగుకు ఎలాంటి ఇబ్బం దులు రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరిలోనే ఇలా ఉంటే ఎండలు మండే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో నని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కోతలను ఎత్తేయాలని అధికారులను కోరుతున్నారు.

వ్యవసాయానికి కరెంట్ కోతలు పెరిగినయ్..

ఎండాకాలం ఇంకా మొదలే కాలేదు. కరెంట్ కోతలు అప్పుడే ప్రారంభించారు. పగటి పూట వ్యవ సాయానికి నాలుగు రోజులుగా సు మారు మూడు గంటల వరకు విద్యుత్ కోత పెడుతున్నారు. రాత్రి సమయంలో 12 గంటలకు వచ్చే కరెంట్ 2 గంటలకు ఇస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటలకు కట్ చేస్తు న్నారు. ఓవైపు చెరువులు, కుంటల్లో నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బోర్లలో నీరు అడుగంటిం ది. కరెంట్ కోతలు పెరగడంతో పంపుసెట్లను నిరంతరం వినియోగించలేకపోతున్నాం. దీంతో పంటలు ఎండిపో తున్నాయి. విద్యుత్ కోతలను అధికారులు నివారించాలి.

– కడ్ధూరి సంపత్, రైతు, అయ్యంగారిపల్లి

మరమ్మతుల పేరుతో విద్యుత్ కోతలు..

విద్యుత్ అధికారులు కావా లనే మరమ్మతుల పేరుతో కరెం ట్ కోతలు పెడుతున్నారు. రాత్రి సమయంలో సుమారు రెండు గంటలు తీసేస్తున్నారు. పగటి పూట కరెంట్ కోతలు పెడుతు న్నారు. నాలుగు రోజుల నుంచి కరెంట్ కోతలు పెరి గాయి. ఏమైందని కరెంట్ అధికారులకు ఫోన్ చేస్తే మరమ్మతులు చేస్తున్నామని చెబుతున్నారు. ప్రతి శని వారం విద్యుత్ మరమ్మతులకు పగలు కరెంట్ తొల గిస్తున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక విద్యుత్ కోతలు పెడుతున్నది.

– పుర్మ రఘుపాల్‌రెడ్డి, రైతు, మల్లంపల్లి

రోజుకు 18 గంటలు ఇస్తున్నాం..

రైతులకు రోజుకు 18 గంటలు కరెంట్ ఇస్తున్నాం. గృహాలకు 24 గం టలు ఇస్తు న్నాం. ఏమైనా మరమ్మతులు ఉంటనే కరెంట్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఇచ్చి న మాట ప్రకారం వ్యవసాయ పంపుసె ట్లకు సరఫరా చేస్తున్నాం. సబ్‌స్టేషన్లలో మరమ్మతులు ఉం టేనే కరెంట్ పోతుం ది. గ్రామాల్లో మిడిల్ కరెంట్ స్తంభాలు వేశాం. ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు మా ర్చాం మూడు రోజులుగా విద్యు త్ సర ఫరాలో కొంత అంతరాయం కలిగింది.

–ఆవిరినేని రణధీర్‌రావు, ట్రాన్స్‌కో ఏఈఈ, పాలకుర్తి

మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చైతన్యపర్చిన సేవాలాల్

వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి

జయంతి వేడుకల్లో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 19 : మూఢనమ్మ కాలకు వ్యతిరేకంగా బంజారాలను చైతన్యపర్చిన సంత్‌సేవాలాల్ మహారాజ్ వారికి మార్గదర్శకం చూపారని వరంగల్ లోక్‌సభ సభ్యురాలు కడి యం కావ్య అన్నారు. బుధవారం మండలం లోని శివునిపల్లి పద్మావతి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మె ల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. సేవాలాల్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించి, గిరిజనుల సంప్ర దాయాల ప్రకారం భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ ఆశీస్సులతో గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. పూర్వికుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని, అన్ని వర్గాలు వైశ్య మ్యాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని వారు సూచిం చారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, కమిటీ హాల్స్ ఏర్పాటుకు తన ఎంపీ లాండ్స్ నిధులను మంజూరు చేస్తానని కడియం కావ్య అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు, సమాజం బాగుంటుందని, ఇందుకోసం త్వరలో కడియం ఫౌండేషన్ ద్వారా మహి ళలకు క్యాన్సర్ స్క్రీనిం గ్ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలి పారు. అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యా శిరీష్‌రెడ్డి, గోర్ బంజార గురువు మహేశ్ మహ రాజ్, బానోత్ రాజేశ్ నాయక్, స్వామినాయక్, భూక్యా రమేశ్ నాయక్, లకావత్ చిరంజీవి నాయ క్, కొర్ర వెంక టేశ్ నాయక్, శ్రీనివాస్, బాదవత్ రవి, హూస్సేన్‌నా యక్, భిక్షపతినాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 19 : అటా నమస్ అర్హత కలిగిన జనగామ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరం నుంచి నూతన కోర్సులు ప్రవే శపెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య తెలిపారు. బీఏ, బీ.కామ్, బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్‌తో పాటు కొత్త కోర్సులైన బీబీఏ (జనరల్), బీ.కామ్ (ఈ–కామర్స్), బీఎస్సీ (ఫార్మసీ), కం ప్యూటర్ సైన్స్ కోర్సులు (డేటా సైన్స్, ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన కోర్సుల్లో ప్రవేశం పొంది బంగారు భవిష్య త్తును నిర్మించుకోవాలని సూచించారు.

నిరాహార దీక్షల్లో సీపీఎం నాయకులు

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 19 : జన గామ పట్టణంలోని బాణాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైవే బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరా హార దీక్షలు 27వ రోజుకు చేరాయి. బుధ వారం దీక్షలను ఐద్వా పట్టణ నాయకు రాలు బచ్చ పారిజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాణా పురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయ కుంటే ఈ ప్రాంత ప్రజలతో పాటు ఆ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలం దరూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవ కాశం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్కడ అండర్ పాస్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలంద రితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూ డిద ప్రశాంత్, బీరు లావణ్య, బిట్ల లక్ష్మి, స్వప్న, కవిత, మల్లమ్మ, పావని, యా కయ్య, కోటయ్య, విజయ, యాదమ్మ, పర మేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా వేడుకలు

సాగరంలో ఛత్రపతి శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆరె సంఘం నాయకులు

దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/ జఫర్‌గఢ్/ కొడకండ్ల/ పాలకుర్తి, 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను జిల్లాలో ఆరె కులస్తులు బుధవారం ఘనంగా ని ర్వహించారు. దేవరుప్పుల మండ లం సీతారాంపురం, కడవెండి, రాం చంద్రాపురంతో పాటు పలు గ్రామా ల్లో వేడుకలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం అధ్యక్షుడు గరిడె భాస్కర్, కుల పెద్ద వరికెల అంజయ్య, కమిటీ సభ్యులు వరికెల రతన్‌బాబు, గరిడె సత్యాజీ, లడె శివాజీ, లడే నరేందర్, కాంటారి రాజేందర్, గరిడె నర్సింహ, సాపాటి రతన్, సాపాటి మోహన్, తిమ్మపురం ధర్మాజీ, గరిడె నవీన్, శ్రీధర్, దుక్కిడి పెద సోమాజీ, చినసోమాజీ పాల్గొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం చాగల్లులో ఛత్రపతి శివాజీ జయం తి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, శివాజీ కమిటీ సభ్యులు కూన రాజు, సోదరపల్లి సంపత్‌రాజు, పోగుల కార్తీక్, సందీప్, శ్రీకాంత్, అఖిల్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం సాగరంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. నాయకులు లోనె నాగే శ్వరరావు, మోరె శ్రీనివాస్, వజీరు రాజేశ్వరరావు, మోరె మైసరావు, ఖైరిక కొము రయ్య, తుమ్మరపల్లి రాజేశ్వర రావు, వరికల మైసరావు, దూదాటి నరసింగరావు, కౌడ గాని బాపురావు, వరువాల మైసరావు పాల్గొన్నా కొడ కండ్ల మండల కేంద్రంతో పాటు రామవరంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొడగాని నవీన్, జిల్లా సలహాదారుడు సిందె రామోజీ, ప్రధాన కార్యదర్శి మేటి సోమరాములు, నాయకులు మోర్తాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి గరిడే శ్రీనివాస్, కాంటారి సురేశ్, మేటి నర్సింహస్వామి, గరిడే మల్లయ్య పాల్గొ న్నారు. ఇదిలా ఉండగా పాలకుర్తి మండలం దర్దేపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని బుధవారం రాత్రి వందేమా తరం ఫౌండేషన్ చైర్మన్ తక్కళ్లపల్లి రవీంద్ర ప్రారంభిం చారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. శివాజీ యువసేన అధ్యక్షుడు రేగుల నరేశ్ కుమార్, ప్రధాన కార్య దర్శి రాసాల మహేశ్, వెల్పుల వేణు, కొడెం సాయిరాం, నిమ్మల అనిల్, జిట్టబోయిన అరవింద్, వెన్న దీరజ్, ఘన పురం పరమేశ్, ఇంతల వెంకటేశ్ పాల్గొన్నారు.

సర్కారు స్కూళ్లు, హాస్టళ్లలో కలెక్టర్, అధికారుల ఆకస్మిక తనిఖీలు

- మెనూ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా
- సమస్యలు తెలుసుకుని అక్కడే నిద్ర

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్/ దేవరు ప్పుల/ పాలకుర్తి/ నర్మెట, ఫిబ్రవరి 19 : జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకు లా లు, వసతి గృహాలను కలెక్టర్‌తో సహా ఉన్నతాధి కారులు బుధవారం రాత్రి తనిఖీ చేసి బస చేశా రు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రించా రు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్/కళాశాలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, శామీర్‌పేట మైనార్టీ రెసిడెన్షి యల్ స్కూల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, పాలకుర్తి ఎస్సీ బాలుర వసతి గృహంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ రాత్రి బస చేశారు. జనగామ ఎస్సీ బాలికల వసతి గృహం యూనిట్ –1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహ సిని, పసరమడ్ల (చంపక్ హిల్స్) గిరిజన సంక్షేమ వసతి గృహం జనగామ ఆర్డీవో గోపీరాం, పల్లగుట్ట క్రాస్ రోడ్డు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జనగామ మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా మార్కె టింగ్ అధికారి నరేంద్ర, బచ్చన్నపేట ఎస్సీ వసతి గృహాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, నర్మెట బీసీ వసతి గృహాన్ని ఈ ఈ ఎంబీ (ఇంట్రా) శ్రీకాంత్, శామీర్‌పేట మైనార్టీ గురుకుల పాఠశాల/కళాశాల జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, స్టేషన్ ఘన్‌పూర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్/కళాశాలను జిల్లా పంచాయతీ అధికారి స్వరూ ప, జనగామ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/క ళాశాలను సివిల్ సప్లై డీఎం హతీరామ్, యశ్వంతా పూర్, జనగామ బీసీ వసతి గృహాలను జిల్లా సహకా రశాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, చిల్పూరు కేజీబీవీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, జఫర్‌గఢ్ బీసీ రెసిడె న్షియల్ స్కూల్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రాధా కిషన్, పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను డీఆర్డీవో వసంత, కొడకండ్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో తహసీల్దార్ చంద్రమోహన్ తనిఖీ చేసి రాత్రి బస చేశారు. హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యల్లో ప్రధానంగా ఫుడ్ పాయిజన్ జరగకుండా వంట గది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెట్రీతో పాటు టాయిలెట్స్ వద్ద పరిశుభ్రత చర్యల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అధికారులు ఆరా తీశారు. దేవ రుప్పులలోని బీసీ వసతి గృహాన్ని బుధ వారం రాత్రి అధికారులు తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారి బీ శ్రీధర్‌రావు హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థుల గదు లు, వంట గది, స్టోర్ రూం, టాయి లెట్లను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం నిద్రించారు. నర్మెటలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మండల ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ ఈఈ వైద్యం శ్రీకాంత్ తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఇన్‌చార్జి వార్డెన్ మోహి నుద్దీన్ ఉన్నారు.

విద్యార్థి దశ కీలకమైంది : కలెక్టర్

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని అప్పుడు చదువులో రాణిస్తారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ధర్మసాగర్‌లోని జ్యోతిరావుపూలే పాఠశాలలో రాత్రి చేసిన కలెక్టర్ అంతకు ముందు వంట గదుల్లో నిల్వ చేసిన సరుకులను పర్యవేక్షించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను అ డిగి తెలుసుకున్నారు. టెన్త్‌లో 10 జీపీఏ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో వి ద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రించారు. ఈ కార్య క్రమంలో డీపీవో స్వరూపారాణి పాల్గొన్నారు.

యశ్వంతాపూర్ వాగును పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

జనగామ రూరల్, ఫిబ్రవరి 19 : ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసు కను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని యశ్వంతాపూర్ వాగు ను డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లోని వాగుల ఇసుకను అక్రమంగా తర లిస్తే ఊరుకోమన్నారు. వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకు వాగుల్లోకి వేళ్లేదారుల్లో ట్రెంచ్‌లు తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్లు వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, సీఐ దాయోదర్ రెడ్డి, ఎస్సైలు రాజేశ్, చేన్నకేశవులు, అధికారులు పాల్గొన్నారు.

17వ రోజూ కొనసాగిన ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 19 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ త్సరం చదువుతున్న జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీ క్షలు బుధవారం కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. 17వ రోజు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం జరి గిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 49 మందికిగాను 21 మంది హాజరవగా, 28 మంది విద్యార్థులు గైర్హాజర్ అయి నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 11 మందికిగాను ఆరుగురు విద్యార్థులు హాజ రవగా, ఐదుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని డీఐఈవో జితేందర్‌రెడ్డి తనిఖీ చేశారు.

థానూనాయక్ వారసులతో మహ్మద్ ఖాసీం

యోధుడు థానూనాయక్‌పై సినిమా చిత్రీకరణ

దేవరుప్పుల, ఫిబ్రవరి 19: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన యోధుడు జాటోత్ థానూనాయక్‌పై సినిమా చిత్రీకరిస్తున్నట్లు కేఎం టీవీ నిర్వాహకుడు మహ్మద్ ఖాసీం తెలిపారు. థానూనాయక్ స్వగ్రామం ధర్మాపురంలో బుధవారం చిత్ర యూనిట్ సభ్యులు పర్యటించి ఆయన వారసులను కలుసుకున్నారు. ధర్మాపురం కూడలిలోని జాటోత్ థా నూనాయక్ స్తూపం వద్ద చిత్ర యూనిట్ సభ్యులు మహ్మద్ ఖాసం, భాస్కర్, రాజేశ్ , మాన్యపు భుజేందర్ మాట్లాడారు. పెత్తందార్లను ఎదిరించి పోరా డిన థానూనాయక్ చరిత్రను భావితరాలకు అందించాల్సి ఉందన్నారు. నైజాంకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన వీరుడు గాథను చిత్రీకరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. థానూనాయక్ వారసులు, ఇటీవల మృతి చెందిన అతడి తమ్ముడు దర్గ్యానాయక్ వారసులు శ్రీనివాస్, జ్యోతి, శక్రు, సోంలానాయక్, ఠానూనాయక్, దర్గ్యానాయక్, ధాన్యనాయక్ పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 19 : మండల కేంద్రానికి చెందిన రామగల్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఎండీ ఖలీల్‌బేగం ఆజామ్ మృతుడి కుటుంబాన్ని బుధవారం పమార్శించి సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 3 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రామగల్ల ఎల్లయ్య, గాదెపాక లక్ష్మయ్య, నక్క రాములు, బాలయ్య, రమేశ్, బెన్ని పాల్గొన్నారు.

సీపీఎం జాతీయ మహా సభలను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 19 : తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో ఏప్రిల్ 2 నుంచి 6వ తేదీ వరకు సీపీఎం జాతీయ మహాసభలను జరుగుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ తెలి పారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అబ్బాస్ మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిర్వహించబోయే పోరా టాలకు రూపకల్పన చేయడానికి ఈ మహాసభ వేదిక కాబోతుందని తెలి పారు. జిల్లా నలుమూలల నుంచి రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, ఉద్యో గులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మహిళలు, వివిధ వృత్తిదారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శవర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారం రమేశ్, సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, బోడ నరేందర్, ఉపేందర్, రమేశ్, సోమన్న, వెంక టేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాయన్న

యాసంగి పంటలకు దేవాదుల జలాలందించాలి

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 19 : మండలంలో సాగు చేసిన యాసంగి పంటలకు దేవాదుల జలాలను అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అది సాయన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలం లోని ఉప్పుగల్లులో సంఘం మండల మహాసభ పెండ్యాల సమ్మయ్య అధ్యక్ష తన జరిగింది. సాయన్న మాట్లాడుతూ మండలంలోని ఉప్పుగల్లు రిజర్వా యర్ ద్వారా బీడు భూములకు సాగునీరందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సోమయ్య, నాయకులు చంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ తదితరులు పాలొ న్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా ఎండీ యాకూబ్‌పాషా, ఉపా ధ్యక్షులుగా మంద బుచ్చయ్య, జాఫర్, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల సమ్మయ్య, సహాయకార్యదర్శులుగా బుల్లె దూడయ్య, ఎర్రం.యాదగిరి, కోశా ధికారిగా గడ్డి పెద్దిరాజును ఎన్నుకున్నారు.

అగ్ని ప్రమాదంలో నీలగిరి తోట దగ్ధం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 19: అగ్ని ప్రమాదంలో నీలగిరితోట దగ్ధమైన ఘటన మండలంలోని కట్కూర్ శివారు వీఎస్ఆర్‌నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వీఎస్ఆర్‌నగర్ టోల్గేట్ వద్ద భాస్కర్ సుమారు 20 ఎకరాల నీలగిరి తోటను సాగుశాడు. ఈ నేప థ్యంలో బుధవారం బాటసారులు అటువైపు వెళ్తూ సింగరేట్ కాల్చి వేయ డంతో మంటలు వ్యాపించాయి. తోట దగ్ధం కావడంతో రూ.40 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.